# నామినేటెడ్ పద్ధతిని వ్యతిరేకించిన బీఆర్ఎస్.. సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని డిమాండ్

**-రైతుల ఓట్లతోనే సహకార సంఘం పాలకవర్గాల ఎన్నికలు జరపాలి**

**- సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ సరికాదు**

**ఎల్కతుర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్(**

ఎల్కతుర్తి సెప్టెంబర్ 11 (ప్రజా న్యూస్ నెట్వర్క్ దినపత్రిక): ఎల్కతుర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ మాట్లాడుతూ సహకార సంఘం ఎన్నికలను నిర్వహించకుండా ప్రభుత్వం నామినేటెడ్ పద్ధతిని నిర్వహిస్తుందని అన్నారు తక్షణమే ఎన్నికలు నిర్వహించి రైతుల ఆమోదయోగ్యమైన ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

అనంతరం సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ

సహకార సంఘాల రైతుల వాటాదనంతోని ఏర్పాటు చేసుకున్నారు వ్యవసాయ అవసరాల నిమిత్తం ఫెర్టిలైజర్స్ పెట్టి సైడ్స్ వ్యవసాయ రుణాలు తీసుకొనుటకు వ్యవసాయదారులు అందరూ కలిసి 13 మంది డైరెక్టర్లను ఓట్ల ద్వారా ఎన్నుకుంటారు ఆ కమిటీ ద్వారా సంఘాన్ని ఐదు సంవత్సరాలు నడిపిస్తారు ఈ సంఘంలో ప్రభుత్వం నుండి ఎలాంటి పెట్టుబడులు ఉండవు సంఘాల మీద ఆజమాయిషి మాత్రమే ప్రభుత్వానికి ఉంటుంది. ఎల్కతుర్తి సహకార సంఘం 2020 సంవత్సరంలో నష్టాల బాటలో ఉంది 2020లో రైతులు ద్వారా ఎన్నుకోబడిన పాలకవర్గం 2025 వరకు లాభాల బాటలో సంఘాన్ని తీసుకురావడం జరిగింది . దాదాపు సంఘంలో మూడు కోట్ల డిపాజిట్ చేయడం జరిగింది లాభాల బాటలో ఉన్న సంఘ సభ్యులకు నాలుగు శాతం పర్సంటేజ్ బోనస్ గా ఇవ్వడం జరిగింది అడిగిన ప్రతి రైతుకు వ్యవసాయ రుణం ఇవ్వడం జరిగింది అని అన్నారు. సహకార చట్టం ప్రకారం ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరపాలి పార్టీలకు అతీతంగా ఎన్నికలు జరగాలి కానీ నామినేటెడ్ పద్ధతి కాదు కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల ద్వారా రైతుల మద్దతుతో గెలవలేని పరిస్థితి ఏర్పడినందున అడ్డదారిలో నామినేటెడ్ పద్ధతి ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తమ నాయలకు పదవులు ఇచ్చుకున్నారు.కానీ నామినేటెడ్ పద్ధతి లేదు కాంగ్రెస్ ప్రభుత్వం సహకార చట్ట విరుద్ధంగా రైతులతోని ఎన్నికలు జరపకుండా నామినేటెడ్ పద్ధతితో నియమించడం రైతు వ్యతిరేక నిర్ణయం రైతులు ఆవేదన చెందుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేకంగా నామినేటెడ్ పద్ధతి తీసుకురావడం



సంఘాలను నిర్వీర్యం చేయడం మంచి పరిణామం కాదు అన్నారు సహకార సంఘాల్లో ఎలాంటి రాజకీయ పార్టీల ప్రమేయం ఉండకూడదు తక్షణమే సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు.

ఎ ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మాజీ మండల పార్టీ అధ్యక్షులు యేల్తూరి స్వామి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగేడ మహేందర్ మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ మండల మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్ హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్వి ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ కుమార్ గౌడ్ సొసైటీ మాజీ డైరెక్టర్లు కాగితాల శ్రీనివాస్ రాజిరెడ్డి సమ్మయ్య పోచయ్య. సీనియర్ నాయకులు మదన్ మోహన్ రావు కోరే రాజకుమార్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బొంకురి కార్తీక్ పాటి భగవాన్ గౌడ్ రాజు రవి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అరాచకానికి ప్రజలే బుద్ధి చెబుతారు

**దళితులను అవమానిస్తే భారీ మూల్యం తప్పదు: నిర్మలా జగ్గారెడ్డి**



(సంగారెడ్డి మండలం) ప్రజా న్యూస్ నెట్వర్క్ సెప్టెంబర్ 11 సంగారెడ్డి: అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వ్యవహరించిన తీరును నిరసిస్తూ సంగారెడ్డిలో డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు నిరసన ర్యాలీ నిర్వహించాయి. రామ్‌నగర్‌లోని నివాసం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అరాచకానికి పాల్పడ్డారని ఆరోపించారు. దళితులను అవమానించేలా వ్యవహరించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. దళితులు నడిచిన నేలను పసుపు నీళ్లతో శుద్ధి చేయడం బీఆర్ఎస్ కుసంస్కారానికి నిదర్శనమని విమర్శించారు. దళితులను అవమానించే చర్యలకు పాల్పడితే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోక తప్పదని, బీఆర్ఎస్ భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం: USFI

(సంగారెడ్డి మండలం) ప్రజా న్యూస్ నెట్వర్క్ సెప్టెంబర్ 11

విద్యా వ్యవస్థను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్తున్న ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమించాలని USFI జాతీయ సలహాదారు మాడిశెట్టి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 18 నుంచి 20 వరకు నిర్వహించనున్న USFI తెలంగాణ రాష్ట్ర పీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు.విద్యా రంగ సమస్యలపై పీనరీలో లోతైన చర్చ జరిపి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని అన్నారు. విద్యారంగంలో మత భావజాలాన్ని ప్రోత్సహించే విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను చైతన్యపరచాలని సూచించారు. పీనరీ సమావేశాలకు విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు.ఈ సమావేశంలో USFI రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి, రాష్ట్ర సంఘ నిర్మాణ బాధ్యులు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు సందీప్, నాయకులు తులసి, జస్విక, సిద్దు, ప్రియాంక, సాహితీ తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ములమయం ప్రయాణం నరకమయం

**-క్యూరింగ్, రోలింగ్ లేని రోడ్డు విస్తరణ పనులు**
**-కనిపించని వాహనాలు పొంచివున్న ప్రమాదాలు**



అనంతసాగరం సెప్టెంబర్ 11 ప్రజాన్యూస్ నెట్ వర్క్ :అనంతసాగరం మండలంలోని ఉప్పలపాడు నుంచి సోమశిల వరకు ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే పనుల నిర్వహణలో కాంట్రాక్టర్లు వహిస్తున్న నిర్లక్ష్యం ప్రయాణికులకు తీవ్ర నరకాన్ని చూపిస్తోంది. విస్తరణలో భాగంగా రోడ్డుపై కంకర డస్ట్ చల్లి, దానిపై సక్రమంగా నీటితో క్యూరింగ్ నీళ్లు చల్లడం చేయకుండా, రోలింగ్ పూర్తి చేయకుండానే వదిలేశారు.దీనివల్ల వాహనాలు వెళ్తున్న ప్రతిసారీ రోడ్డుపై పెద్ద ఎత్తున దుమ్ము రేగుతోంది. ఎదురెదురుగా వచ్చే వాహనాలు కూడా కనిపించనంతగా ధూళి ఆవరించుకోవడంతో ద్విచక్ర వాహనదారులు, బాటసారులు తీవ్ర తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కంటిచూపు ఆనకపోవడంతో రహదారిపై ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు, వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని, ఇప్పటికైనా స్పందించి వెంటనే నీటిని చల్లించి రోలింగ్ పనులు పూర్తి చేయాలని పలువురు వాపోతున్నారు

# పోతెం మరియమ్మకుటుంబ సభ్యులకు పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత.

**.- బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్**



దేవరకొండ, సెప్టెంబర్ 11.రిపోర్టర్ జెట్టి శంకర్ యాదవ్. ప్రజా న్యూస్.

పి.ఏ.పల్లి మండలం నిరుపేద కుటుంబానికి చెందిన పి ఏ పల్లి రాజ కాలనీ కి చెందిన పోతెం మ్మరియమ్మ అనారోగ్యంతో పడుతూ ఈరోజు ఉదయం స్వర్గస్థులు అయినారు వారి కుటుంబ సభ్యులు దీ=ా పార్టీ పి ఏ పల్లి సర్పంచ్ అభ్యర్థి ఘనపురం శంకర్ గారి చేతుల మీదుగా ఆ కుటుంబానికి 10,000,టపది వేలుఉ వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు.

ఈ కార్యక్రమంలో అజ్మాపురం మాజీ సర్పంచ్ రామ కృష్ణ, పోతెం కృష్ణయ్య,సాయిలు ,అంబేద్కర్ , శంకర్, సాయి, దస్రు ,లక్ష్మయ్య ,తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి టౌన్ రాజ సెల్ అధ్యక్షుడిగా కే. ప్రసన్న కుమార్

(సంగారెడ్డి మండలం) ప్రజా న్యూస్ నెట్వర్క్ సెప్టెంబర్ 11

కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి టౌన్ రాజ సెల్ కమిటీ అధ్యక్షుడిగా కే. ప్రసన్న కుమార్ (చిన్నా) నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఖాజజ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జగ్గారెడ్డి, ఐజజ అధ్యక్షురాలు శ్రీమతి తూర్పు నిర్మలా జగ్గారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రాజ సెల్ చైర్మన్ శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ, ఖాజజ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్ తదితరులకు కే. ప్రసన్న కుమార్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, రాజ సెల్ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.





# మాజీ మంత్రి కురసాలతో వాసుపల్లి గణేష్ కుమార్ భేటీ...

**విఘ్నేశ్వరుడి వెండి చిత్రపటాన్ని**


**బహుకరించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి**

విశాఖపట్నం సెప్టెంబర్ 11 : ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం. నాయుడు.మాజీ మంత్రి, వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ సీనియర్ నేత కురసాల కన్నబాబును మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కాకినాడ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారులి. సాలువా కప్పి విఘ్నేశ్వరుడి వెండి చిత్రపటాన్ని బహుకరించారు. ఇద్దరి మధ్య కొద్దిసేపు రాజకీయ, సామాజిక అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. వెన్నుపోటు పార్టీ చేస్తున్న ఘోరాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, స్థానిక ఎన్నికల్లో విశాఖ మేయర్ పీఠం వైసీపీ కైవసం చేసుకోవాలన్నారు. దక్షిణ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ అరాచకాలపై వాసుపల్లి గణేష్ కుమార్ చేసిన వినూత్న నిరసనలపై కన్నబాబు అభినందించారు. విశాఖస్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. వైసిపి జెండా ఎగురవేసేలా క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని మరింత బలపరచాలని సూచించారు. అనంతరం ఇరువురు పరస్పరం యోగక్షేమాలు తెలుసుకున్నారు.

# హుజూర్‌నగర్ 2వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం

**రూ.15 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు.. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట**

(హుజూర్‌నగర్ మండల), సెప్టెంబర్ 11, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో రూ.15 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు గురువారం ఉదయం శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు ముఖ్య అతిథులుగా హాజరై, 2వ వార్డు కౌన్సిలర్ కోడి జ్యోతి ఉపేందర్ యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు పెద్దలు, యువజన నాయకులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వినాయక ఉత్సవాలపై మఠంపల్లి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కీలక హెచ్చరిక

**అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేయొద్దు.. డీజేకు అనుమతి లేదు**

(మఠంపల్లి మండల), సెప్టెంబర్ 11, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :మఠంపల్లి మండలంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సూచించారు. రహదారులపై ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ వినియోగానికి సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. డీజే సౌండ్ సిస్టమ్‌కు అనుమతి లేదని స్పష్టం చేశారు. మండపాల వద్ద ఎలాంటి గొడవలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నా సంబంధిత కమిటీదే బాధ్యత అని, నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.



# హుజూర్‌నగర్ సర్కిల్‌లో డీజేలకు నో..

# రోడ్లపై వినాయక విగ్రహాలకు అనుమతి లేదు

**-నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు.. వినాయక ఉత్సవాలపై పోలీసుల కఠిన హెచ్చరిక**

**-ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏర్పాట్లపై ఉక్కుపాదం.. పోలీసుల ఆదేశాలను ధిక్కరిస్తే చర్యలు తప్పవు**

(హుజూర్‌నగర్ మండల), సెప్టెంబర్ 11, ప్రజా న్యూస్ నెట్‌వర్క్,షేక్ అబ్దుల్ రజాక్,జిల్లా ప్రతినిధి :
హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలను నిబంధనలకు అనుగుణంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పోలీసులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందన్‌లాల్, ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు ఉత్సవాల నిర్వాహకులకు ఇప్పటికే స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

**డీజేలకు పూర్తిగా నో.. అధిక శబ్దంపై కఠిన చర్యలు :**

వినాయక ఉత్సవాలు, ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్‌కు ఎలాంటి అనుమతి లేదని పోలీసులు తేల్చిచెప్పారు. అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, శబ్ద కాలుష్యానికి కారణమయ్యే విధంగా వ్యవహరించడం సహించబోమని హెచ్చరించారు. క్రాకర్స్ వినియోగంలోనూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

**రోడ్లపై మండపాలు వద్దు.. ట్రాఫిక్‌కు అడ్డంకి కలిగిస్తే చర్యలు :**

ప్రజలు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రధాన రహదారులు, రోడ్లపై వినాయక విగ్రహాలు లేదా మండపాలు ఏర్పాటు చేయరాదని పోలీసులు స్పష్టం చేశారు.



అత్యవసర వాహనాల రాకపోకలకు కూడా ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే కేసులు :**

పోలీసుల అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించడం, నిబంధనలు అతిక్రమించడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీసులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

**సర్కిల్ పరిధిలో ప్రత్యేక పర్యవేక్షణ.. నిర్వాహకులకు స్పష్టమైన సూచనలు :**హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ చలికంటి నరేష్, రూరల్ ఎస్ఐ హనుమాన్ నాయక్, నేరేడుచర్ల ఎస్ఐ గోపాల్‌రెడ్డి, పాలకీడు ఎస్ఐ కోటేష్, గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్, మఠంపల్లి ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, మేళ్లచెరువు ఎస్ఐ నవీన్‌కుమార్, చింతలపాలెం ఎస్ఐ పరమేష్ తమ తమ పరిధిలో ఉత్సవాల నిర్వాహకులకు నిబంధనలను వివరించారు. పండుగను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించాలని, పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఉత్సవాల పేరుతో నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు



# 59వ వార్డులో ఫ్రైడే - డ్రైడే..

విశాఖపట్నం సెప్టెంబర్ 11: ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం. నాయుడు.జీవీఎంసీ వెస్ట్ జోన్ 59వ వార్డు పరిధి వాయుపుత్ర కాలనీలో శు క్రవారం మల్కాపురం ఏరియా మలేరియా విభాగం ఆధ్వర్యంలో ఫ్రైడే - డ్రైడే జరిగింది. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ కమీషనర్ హేమావతి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా తదితర సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మంచినీరు, వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. గృహాలలో ఉన్న ఫ్రిజ్ వెనుక వైపు గల డ్రాప్ బాక్స్, పూల కుండీల క్రింద ప్లేట్లు, మనీప్లాంట్లు, కూలర్లు, సిమెంట్ కుండీలు, డ్రమ్ములు, డాబాలపై ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను నిత్యం గమనిస్తూ ఉండాలని రెండు రోజులు కంటే నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అలాగే ఇంటి పరిసరాలలో త్రాగి పడేసిన కొబ్బరి బొండాలు, డిస్పోజల్ గ్లాసులు, మూతలు లేని సీసాలు, టైర్లు తదితర పనికిరాని వస్తువులను తొలగించాలన్నారు. వర్షాభావాన్ని దృష్టిలో పెట్టుకుని అటకలపైన, డాబాలపైన పనికిరాని సామాన్లు ఉంటే వెంటనే వాటిని తీసివేయాలన్నారు. ప్రతీ శు క్రవారం, మంగళవారం అందరూ తమ గృహాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించి అయా పాత్రలను కొంత సమయం ఆరబెట్టిన తరువాత వాటిలో తాజా మంచినీటిని నింపుకోవాలన్నారు. అలాగే ఇంట్లో లభ్యమయ్యే వ్యర్థాలను తడి-పొడి, ప్రమాదకర చెత్తతో పాటు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వేరు చేసి ప్రతీరోజు తమ గృహాల వద్దకు వచ్చే క్లాప్ వాహనాలకు అందజేయాలన్నారు. అదేవిధంగా నిషేధిత ప్లాస్టిక్ ను వినియోగించిన, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మలేరియా ఇనిస్పెక్టర్ డి రవికుమార్, వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ బి సునీల్ కుమార్, మలేరియా సూపర్ వైజర్ డి శ్రీనివాసరావు, తదితరులతో పాటు మలేరియా సిబ్బంది, అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తుని అభివృద్ధికి రూ.85 లక్షల పనులు

**రోడ్ల విస్తరణ, కొత్త రహదారులకు ప్రాధాన్యం.. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న యనమల దివ్య**

తుని, సెప్టెంబర్ 11 ప్రజా న్యూస్ నెట్వర్క్:
తుని పట్టణంలో రూ.85 లక్షల విలువైన అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పెరుగుతున్న జనాభా, వాహనాల రాకపోకలకు అనుగుణంగా రహదారులను విస్తరించడంతో పాటు కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ పర్యవేక్షణలో, టౌన్ టీడీపీ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాలకు సీనియర్ నేత యనమల రాజేష్‌తో కలిసి యనమల దివ్య హాజరయ్యారు. ఏరియా ఆసుపత్రి పక్క వీధిలో రూ.35 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును, బెల్లపు వీధిలో రూ.28 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. హైవేను ఆనుకుని సాల్మన్ రాజు గారి చర్చి నుంచి డీ మార్ట్ వరకు రూ.22 లక్షలతో నిర్మించనున్న మెటల్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. పట్టణంలో పెరుగుతున్న వాహనాల రాకపోకలతో ఇరుకైన రహదారులపై ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో రోడ్ల విస్తరణపై దృష్టి సారించినట్లు యనమల దివ్య పేర్కొన్నారు. పట్టణ ప్రజల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆమె తెలిపారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో యనమల దివ్య మాట్లాడారు. తుని పట్టణ సుందరీకరణను లక్ష్యంగా చేసుకుని పక్కా ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, తుని నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం తన



కర్తవ్యమని పేర్కొన్నారు.
తునిని సుందర పట్టణంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు రూ.208 కోట్లతో అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నామని ఆమె వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలపై మున్సిపల్ మంత్రి పి.నారాయణను కలిసి అనుమతులు కోరినట్లు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో అనుమతులు, నిధులు సాధిస్తామని చెప్పారు.
రూ.61 కోట్లతో చేపట్టిన పనులు కొనసాగుతున్నాయని, అందులో రూ.21 కోట్లతో 63 రోడ్లను నిర్మించినట్లు యనమల దివ్య తెలిపారు. పాత రహదారులను విస్తరించి విశాలమైన రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అలాగే 11 పార్కులను నవీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ.15 కోట్లతో ఇంటింటికీ నాణ్యమైన తాగునీరు అందించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇసుకలపేటలో



రూ.14.26 కోట్లతో నిర్మించనున్న మురుగుశుద్ధి ప్లాంట్‌కు భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తయిందని, సివేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం కూడా చేపడుతున్నామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితుల ప్రభావం తుని నియోజకవర్గంపైనా ఉందని యనమల దివ్య తెలిపారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరినట్లు చెప్పారు. తాండవ, పంపా జలాశయాలతో పాటు చెరువుల్లోకి నీటిని మళ్లించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే పోలవరం నీటిని తాండవ షుగర్ ఫ్యాక్టరీ వద్ద తాండవ నదిలోకి మళ్లించడం ద్వారా తుని పట్టణ తాగునీటి సమస్య నుంచి ఉపశమనం కల్పించగలిగామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్ టీడీపీ నాయకులు మోతుకూరి వెంకటేష్, మల్ల గణేష్, సూరంపూడి చంద్రశేఖర్, కుక్కడపు బాలాజీ, కుండల రామకృష్ణ, పరవాడ తాతబాబు, దంతులూరి శ్రీనివాసరాజు, కారుమూరి భద్రరావు తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ సేవల్లో వేగం పెంచాలి

**-ఆధునిక సాంకేతికతతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం.. ప్రజావాణి, భూభారతి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి**

**-పెండింగ్ భూకేసులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి: కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**




సూర్యాపేట, సెప్టెంబర్ 11, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :జిల్లాలో రెవెన్యూ సేవలను మరింత వేగవంతం చేసి ప్రజలకు సత్వర న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులతో వెబెక్స్ ద్వారా భూభారతి, ప్రజావాణి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. గ్రామ సర్వే ప్రక్రియను తహసీల్దార్లు, సర్వేయర్లు సమన్వయంతో వేగంగా పూర్తి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధస్సును వినియోగించుకోవాలని సూచించారు. మండలాల వారీగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూసమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న భూభారతి కేసులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్వో ప్రేమ్‌రాజ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు

**కృష్ణాపురం, ఎన్.సూరవరం, తాళ్లూరు రైతులకు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ యనమల దివ్య**



తుని సెప్టెంబర్ 11 ప్రజా న్యూస్ నెట్వర్క్:
తేటగుంట క్యాంప్ కార్యాలయంలో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను ప్రభుత్వ విప్ యనమల దివ్య పంపిణీ చేశారు. సీనియర్ నేత యనమల రాజేష్ పర్యవేక్షణలో, తుని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యనమల దివ్య తొండంగి మండలం కృష్ణాపురం, తుని మండలం ఎన్.సూరవరం, తాళ్లూరు గ్రామాలకు చెందిన రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా యనమల దివ్య మాట్లాడుతూ రైతు ఆత్మగౌరవాన్ని కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూమిపై సర్వహక్కులను రైతులకే కల్పించే ఉద్దేశంతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. రైతే రాజు అనే భావనతో వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని, వ్యవసాయాన్ని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

# లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులపై పోలీసుల చర్యలు ఖండనీయం

**-చలో అసెంబ్లీ ముట్టడిలో నాయకులు, మహిళా ఉద్యమకారులను అడ్డుకున్నారని ఆరోపణ**

**-ప్రశాంత నిరసనకు వెళ్తున్న వారిపై లాఠీచార్జి చేశారని ఎల్‌హెచ్‌పీఎస్, ఎల్ఎస్ఓ నాయకుల ఆగ్రహం**

(హుజుర్ నగర్ నియోజకవర్గం)ప్రతినిధి, సెప్టెంబర్ 11, ప్రజా న్యూస్ నెట్‌వర్క్,షేక్. అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు ధరావత్ గణేష్ నాయక్, వెంకట్ బంజారా, మహిళా బంజారా ఉద్యమకారులను పోలీసులు అడ్డుకుని ఈడ్చుకెళ్లి లాఠీచార్జి చేశారని ఎల్‌హెచ్‌పీఎస్, ఎల్ఎస్ఓ హుజూర్‌నగర్ నియోజకవర్గ కమిటీ నాయకులు ఆరోపిస్తూ తీవ్రంగా ఖండించారు. శాంతియుత నిరసనలను అడ్డుకోవడం సరికాదని, లంబాడి ప్రజల హక్కుల కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

